# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి వారి విగ్రహ పల పుష్ప ధాన్యాది వాసం అభిషేకం







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సదాశివపేట పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రారంభోత్సవము మరియు స్వామివారి విగ్రహ పున ప్రతిష్ట ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవ వేడుకలలో భాగంగా తేది 25 11 2025 మంగళవారం నాడు స్వామి వారికి ఉదయం నుండి ఆవాహిత మండప పునః పూజ దేవత హెూమం ఆదివాసంగా హెూమం ధాన్యాధివాసం మంగళహారతి. సాయంత్రం పుష్ప దివాసం ఫలాదివాసం ధూప దీప బింబ కలాన్యాసాలు మంగళహారతి వివిధ కార్యక్రమాలు జరుపబడ్డాయని భక్తులున్నారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం నుండి సమయానుకూలంగా పూజలలో పాల్గొనడం విశేషమైనందని తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు సదాశివపేట పట్టణం చుట్టుపక్కల గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు అనంతరం తీర్థప్రసాదాలు అన్నప్రసాదాలు స్వీకరించారు

# కురుమ సంఘం అభ్యున్నతికి శంకర్ పల్లి మండల అధ్యక్షులు బండమీది వెంకటేశం ఎనలేని కృషి

- సంకేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ మల్లన్న దేవాలయానికి లక్ష వెయ్యి రూపాయల విరాళం



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** కురుమ సంఘం అభ్యున్నతికి శంకర్ పల్లి మండల అధ్యక్షులు బండమీది వెంకటేశం ఎనలేని కృషి చేస్తున్నారు. శంకర్ పల్లి మండలంలోని ప్రతి గ్రామంలో సంఘం పటిష్టం చేయడమే కాకుండా బీరప్ప మల్లన్న స్వామి గుడి నిర్మాణాలకు సైతం ఆర్థికంగా సహాయం చేస్తూ నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న తీరు అభినందనీయం. సంకేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ మల్లన్న స్వామి దేవాలయం నిర్మాణానికి 101000/? ఒక్క లక్ష ఒక్క వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించడమే కాకుండా ఈరోజు స్వయాన సంకేపల్లి గ్రామానికి విచ్చేసి దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించి ప్రకటించిన నగదు సహాయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ ఎంకేపల్లి లక్ష్మణ్, కురుమ సంఘం గ్రామ అధ్యక్షులు పత్తి నరసింహ తో పాటు కులపెద్దలు, సభ్యులకు మంగళవారం అందజేశారు. కురుమ సంఘం బలోపేతానికి ఆయన చేస్తున్న కృషికి ఇది నిదర్శనంగా ఉంది. అధ్యక్షుడు బండమీది వెంకటేశం కు సంకేపల్లి కురుమ సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని మాజీ సర్పంచ్ లక్ష్మణ్, కురుమ సంఘం గ్రామ అధ్యక్షులు పత్తి నరసింహ తెలిపారు.

# చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో మహిళా సంఘాలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యాదయ్య



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** చేవెళ్ల మండలం, తంగడపల్లి గ్రామంలో మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మహిళలను అన్ని రకాలుగా ఆదుకుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, గ్రామ సెక్రెటరీ శేఖర్, నాయకులు నయీమ్, రాఘవేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, సల్మాన్, మహిళ సంఘాల నాయకురాలు సుల్తానా బేగం, పుష్పమ్మ, మాధవి, లక్ష్మీ పాల్గొన్నారు.

# రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు అభినందనలు తెలిపినా వజ్రేష్ యాదవ్

- పాల్గొన్నా ఎంపిఆర్.




**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్రా మండలం మేడ్చల్ జిల్లా నూతనంగా నియమితులైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ , టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ ఆయనకు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలపర్చేందుకు కృషి చేయాలని, ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతం కోసం కఠినంగా శ్రమించాలని సూచించారు. అదే విధంగా 2029లో రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చూడాలంటే ప్రతీ కార్యకర్తను చైతన్యవంతం చేస్తూ, సమిష్టిగా కష్టపడి పనిచేయాలని వజ్రేష్ యాదవ్ కు మహేష్ గౌడ్ కు సూచన చేసారు. జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త ఉత్సాహం, నూతన దిశ అందించాలని తన సంపూర్ణ సహకారం ఉంటుందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి, బూపతి రెడ్డి పాల్గొన్నారు.

# సదాశివపేటలో శ్రీవీరాంజనేయ స్వామిశ్రీ విరాంజనేయ స్వామి వాహానం, ధ్వజ స్థంభ ప్రతిష్టాపన మహెూత్సవం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలోని శ్రీ విరాంజనేయ స్వామి ఆలయంలో వాహనం, ధ్వజ స్థంభ ప్రతిష్టాపన మహెూత్సవం వైభవంగా నిర్వహించారు ఈ మహెూత్సవానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వేద మంత్రోచ్చారణల మధ్య వాహన ప్రతిష్ఠ, ధ్వజ స్థంభ ఆవిష్కరణ పూర్తిక ాగా, దేవస్థాన అభివృద్ధికి సంబంధించి అవసరమైన అన్ని సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# జిహెచ్ఎంసి 12వ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నా

- జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు,.కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్




**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జి హెచ్ ఎం సి 12 కాన్సిల్ సమావేశం లో ఈ సమావేశంలో చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి సంబంధించిన ముఖ్యాంశాలను లేవనెత్తి వివరణాత్మకంగా చర్చించారు. బొంతు శ్రీదేవి యాదవ్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ అయిన తర్వాతఎస్ఎన్డిపి కింద మంజూరు చేయించిన పను:ఈ సి నగర్ నుండి రాంపల్లి చెరువు వరకు చేపట్టిన పనులు, అలాగే చక్రిపురం కల్వర్టు నుండి వంపుగూడ వరకు జరుగుతున ఈ రెండు పనులను అత్యంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. ముఖ్యమైన రహదారి అనుసంధానం:ఆదర్శ్ నగర్ ప్రధాన రహదారి నుండి చక్రిపురం హైటెన్షన్ రోడ్ వరకు కొత్త రహదారి వేయాలని సూచించారు. ఈ రహదారి కాప్రా, ఏ ఎస్ రావు నగర్, చర్లపల్లి ం మూడు డివిజన్ల ప్రజలకు రోజువారీ ప్రయాణంలో చాలా ఉపయోగపడుతుందని తెలియజేశారు.ం బాక్స్ డ్రెయిన్ రోడ్ అభివృద్ధి:కొన్ని ప్రాంతాల్లో బాక్స్ డ్రెయిన్ నిర్మాణం జరుగుతున్న చోటే వెంటనే సీసీ రోడ్ కూడా వేయాలని సూచించారు. ఫుడ్ సెక్యూరిటీ. ప్రజలు సరైన హక్కులతో రేషన్ పొందే విధంగా వ్యవస్థ మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పారిశుధ్యం. సానిటేషన్ సిబ్బంది తీవ్రమైన కొరత ఉందని, దీనివల్ల కాలనీలను పూర్తిగా శుభ్రపరచడం కష్టంగా మారుతోందని వివరించారు. అదనపు సిబ్బంను తక్షణం నియమించాలని కోరారు. స్పోర్ట్స్ అభివృద్ధి. గ్రేటర్ హైదరాబాద్ లోని 150 డివిజన్లకు స్పోర్ట్స్ కోచ్‌లను నియమించాల్సిందిగా సభలో డిమాండ్ చేశారు. నగరంలో ఉన్న 450 గ్రౌండ్లను ఉపయోగించకుండా నిర్వీర్యం చేయకుండా, వాటిని సక్రమంగా అభివృద్ధి చేయాలని సూచించారు. "డ్రగ్ ఫ్రీ సిటీ" లక్ష్యాన్ని నిజం చేయడానికి స్పోర్ట్స్‌కే ప్రధాన భూమిక ఉందని, క్రీడాకారుల ప్రతిభను వెలికితీసే బాధ్యత జి హెచ్ ఎం సి పై ఉందని గుర్తు చేశారు. రాంకీ / రోడ్ల నిర్వహణ. రోడ్ల మరమ్మతులకు కావలసిన చేతి తిప్పలు (వర్క్‌ఫోర్స్) సంఖ్యను పెంచాలని అభ్యర్థించారు. హార్టికల్చర్ / పార్కుల అభివృద్ధి డివిజన్‌లోని అన్ని పార్కులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని, ప్రజలకు ం ప్రకృతి%-%. హిత వాతావరణం. కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే చర్లపల్లి డివిజన్ కి రెండు కోట్ల నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి బొంతు శ్రీదేవి యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మరింత విస్తరించినా మన హైదరాబాద్ 27మున్సిపాలిటీ లు జిహెచ్ఎంసి లో విలీనం



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా జీహెచ్ఎంసీలో 27 మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు విలీనానికి మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. దీంతో హద్రాబాద్ మరింత విస్తరించనుంది. జీహెచ్ఎంసీలో పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

# కాలనీల అభివృద్ధికి పెద్దపీట

- ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పరమేశ్వర్ రెడ్డి




**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం లోని కాలనీల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీల అభివృద్ధినే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కృషితో ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లుగా తెలిపారు. ఉప్పల్ డివిజన్ లోని దేవేందర్ నగర్ లో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలో అభివృద్ధి పనులను చేపడుతూ సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో కాలనీ వాసులు అలీమ్,కనయ్య, కుమ్మరి రాజు,పులి రాజు, సత్యనారాయణ, సందీప్,భాస్కర్,బ్రహ్మం చారీ, మధు, స్వామి,శంకర్, ప్రవీణ్,శ్రీధర్, పుల్లమ్మ, జయ రెడ్డి, సునీత, వాసు, ఎల్లేష్, గణేష్, లత,ఉమా,స్వామి,తదితరులు పాల్గొన్నారు.

